క్లుప్తంగా

నియామకం

భూపాలపల్లి అర్బన్: తెలంగాణ భాషాభ్యాసన అభివృద్ధి సమితి జిల్లా నూతన కార్యవర్గం కన్వీనర్‌గా బైరి నరసింహస్వామిని ఏకగ్రీవంగా నియామించారు. గౌరవ సలహాదారులుగా గడ్డం లక్ష్మయ్య, చీకోటి శ్రీనివాస్, కోకన్వీనర్లుగా మురళి, సురేష్, రాములు, ప్రతాప్, కార్యవర్గ ప్రతినిధులుగా రాజబాబు, భుజేంద్రచారి, రాంసింగ్, సదయ్య, కట్టస్వామి, పావని, రాధికలను ఎన్నుకున్నారు.

బీజేఎస్‌ఎఫ్‌లో చేరికలు



భూపాల్లపల్లి అర్బన్: జిల్లా కేంద్రంలోని వివిధ సంఘాలకు చెందిన యువకులు శుక్రవారం భారత్ జాగృతి విద్యార్థి విభాగం(బీజేఎస్ఎఫ్)లోకి చేరారు. బీజేఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చీకటి గణేష్ ఆధ్వర్యంలో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన చేరికల కార్యక్రమానికి జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్‌రెడ్డి హాజరై కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, ఈశ్వర్, చందు, భానుప్రకాశ్, పవన్‌సాయి, నరేష్‌నేత, సందీప్ పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల పంపిణీ



మహదేవపూర్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఇళ్ల పట్టాలను తహసీల్దార్ లక్ష్మి రాజయ్య పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జీఓ 58 ప్రకారం ప్రభుత్వ భూమిలో ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న వారికి పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ సురారం సర్పంచ్ లక్ష్మరెడ్డి, దుర్గయ్య పాల్గొన్నారు.

మేం ఎందులో ఉన్నట్టు?

భూపాలపల్లి రూరల్: సుబ్బక్కపల్లి, పెద్దాపూర్, గుర్రంపేట, బావుసింగ్‌పల్లి, రాంనాయక్ తండా గ్రామాలకు మండలం భూపాలపల్లి అని, నియోజవర్గం ములుగు అని దీంతో మేము ఎందులో ఉన్నట్టాని సబ్బక్కపల్లి సర్పంచ్ సుమన్‌తో పాటు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ.. తమ గ్రామాలు అభివృద్ధిలో వెనుకబాటు ఉన్నాయని వాపోయారు. గతంలో ములుగు నియోజకవర్గంలో ఉన్న మా గ్రామాలను, నూతనంగా ఏర్పడిన భూపాలపల్లి మండలంలో కలిపారంటూ దీంతో తమకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సక్రమంగా అందడం లేదన్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు తమ ఐదు గ్రామాలను ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోనైనా కలుపాలని లేకపోతే భూపాలపల్లి నియోజక వర్గంలోనైనా కలుపాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.

బైండోవర్



ఎస్ఎస్‌తాడ్వాయి: ఆరుగురి బెల్టుషాపు నిర్వహకులను బైండోవర్ చేసినట్లు ఎస్సై ఓంకార్ యాదవ్ శుక్రవారం తెలిపారు. మండల కేంద్రంలోని నర్సింగాపూర్, తాడ్వాయి గ్రామాలకు చెందిన బెల్టుషాపుల్లో మద్యం విక్రయిస్తున్న ఆరుగురిని తహసీల్దార్ తోట రవీందర్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. బెల్టు షాపుల్లో మద్యం అమ్మకాలు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. మండల వ్యాప్తంగా తనిఖీలు నిర్వహిస్తామన్నారు.

అప్రమత్తంగా ఉండాలి



వెంకటాపురం(కె): అసాంఘిక శక్తులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వెంకటాపురం ఎస్సై అశోక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మల్లాపురం గ్రామంలో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది సివిల్ పోలీసులతో కలిసి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు. గ్రామంలోని అపరిచిత వ్యక్తులు ఎవరైనా వస్తే పోలీసులకు తెలుపాలన్నారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

రోడ్లు ఇలా.. ప్రయాణం ఎలా..?



దెబ్బతిన్న రోడ్డు



బురదమయంగా మారిన రోడ్డు

- వర్షాలకు కొట్టుకుపోయిన రహదారులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

మొగుళ్లపల్లి: రహదారులు వర్షాలకు కొట్టుకుపోవడంతో రాకపోకలు ఎలా సాగించాలంటూ మండలంలోని ముల్కలపల్లి, కొర్కిశాల, మేదరమెట్ల, అంకుశాపూర్, పోతుగల్లు, ఇప్పలపల్లి, బద్దంపల్లి గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జూలైలో కురిసిన వర్షాలకు మండలంలోని ములకలపల్లి-కొర్కిశాల, మేదరమెట్ల-అంకుషాపూర్ రహదారులు కొట్టుకుపోయాయి. దీంతో రాకపోకలు నిలిచిపోయి ముల్కలపల్లి, కొర్కిశాల, మేదరమెట్ల, అంకుశాపూర్, పోతుగల్లు, ఇప్పలపల్లి, బద్దంపల్లి గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఆ గ్రామాలకు రవాణ సౌకర్యం మేరకు తాత్కాలికంగా మట్టి రోడ్డును పోశారు. కానీ వర్షాలకు మట్టి రోడ్డు మొత్తం బురుదమయంగా మారింది. దీంతో ప్రజలు రోడ్డుపై ప్రయాణించాడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. గతంలోనూ వర్షానికి కొర్కిశాల-ముల్కలపల్లి రహదారి పూర్తిగా దెబ్బతిన్నది. రోడ్డు పక్కనే భారీ వాగు ఉండడంతో ఏటా వర్షాలకు రోడ్డు దెబ్బతింటోంది. శాశ్వత పరిష్కరం దిశగా ప్రభుత్వం, అధికారులు చొరవ చూపాలని సదరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



ఇబ్బంది పడుతున్న వాహనదారుడు

పనులు వెంటనే చేపట్టాలి



గ్రామానికి ఉన్న రోడ్డు దెబ్బతినడంతో మండల కేంద్రానికి వెళ్లలేకపోతున్నాం. వేరే గ్రామం మీదుగా వెళ్లాలంటే సుమారు 4 కిలోమీటర్లు ఎక్కువగా ప్రయాణించాల్సి వస్తోంది. పక్కనే పెద్ద వాగు ఉండడంతో ఏటా రోడ్డు చెడిపోవడం పరిపాటిగా మారింది. కొత్తగా నిధులు మంజూరు చేయడం, మళ్లీ వర్షాలు కురవడంతో నిధులు వృథా అవుతున్నాయి. ఇకనైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి శాశ్వత ప్రాతిపదికన రోడ్డును నిర్మించి సమస్యను పరిష్కరించాలి.

కొడగాని రాజేశ్వర్‌రావు,
గ్రామస్తుడు, కొర్కిశాల

పౌష్టికాహారం తప్పనిసరి



మల్హర్: అవగాహన కల్పిస్తున్న సరస్వతి



చిట్యాల: గర్భిణిని పరీక్షిస్తున్న జయప్రద

మల్హర్: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సరస్వతి అన్నారు. పోషణ్ మాసం సందర్భంగా మండలంలోని కొండంపేట-1 సెంటర్‌లో పోషకాహారంపై సరస్వతి శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు స్థానికంగా దొరికే ఆకుకూరలు, పాలు, జొన్నలు, రాగులు లాంటి ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. దీంతో రక్తహీనత తగ్గి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. పప్పులు, పాలు, గుడ్లు, జామ, బొప్పాయి పండ్లు తినడం వల్ల పిల్లలకు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కల్యాణి, సరిత, స్వర్ణలత, ఆయాలు, ఆశ వర్కర్లు, కిషోరబాలికలు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

చిట్యాల: బాలింతలు, గర్భిణులు, పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయప్రద అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటికీ వెళ్లి గర్భిణులు, బాలింతలు, పిల్లలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సంధ్యారాణి, భాగ్యలక్ష్మి, జ్యోతి, సీఏ, వీఓలు తదితరులు పాల్గొన్నారు

ఓటరుగా నమోదు చేసుకోవాలి

మల్హర్: అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. ఎస్‌వీఈఈపీ ఎలక్షన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటు హక్కు నమోదుపై శుక్రవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ప్రవీణ్, అధ్యాపకులు నరేందర్ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



రేగొండ మండలం రంగయ్యపల్లి ఉన్నత పాఠశాలలో..



జగ్గయ్యపేట ఉన్నత పాఠశాలలో..

టేకుమట్ల(రేగొండ): ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనా రేగొండ మండలంలోని రంగయ్యపల్లి ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు రఘు, కొత్తపల్లిగోరి మండలంలోని జగ్గయ్యపేట ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ విధులు నిర్వర్తిస్తున్న తంగళ్లపెల్లి కుమారస్వామిలను ఉపాధ్యాయులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు నిర్మల, రమేష్‌బాబు, ఉపాధ్యాయులు దేవేందర్‌రెడ్డి, గిరిబాబు, కృష్ణ, రాజేందర్, చక్రధర్‌రావు, శ్రీధర్, కోటిలింగం, కల్పనాకుమారి, తాళ్లపెల్లి దామోదర్‌గౌడ్ పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక



నియామక పత్రం అందిస్తున్న సతీష్‌గౌడ్

టేకుమట్ల: మండలంలోని ఎంపేడులో కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారికి నియామక పత్రం అందించి కమిటీ వివరాలను వెల్లడించారు. అధ్యక్షుడిగా ఇసంపెల్లి పోశాలు, ప్రధాన కార్యదర్శిగా శ్రీపతి హరీష్, ఉపాధ్యక్షులుగా శ్రీపతి మల్లేష్, సట్ల సుధాకర్, కోశాధికారిగా రేవెల్లి ఎల్లయ్య, కార్యదర్శులుగా బొల్లి పైడి, పాల రాములు, ముఖ్య సలహదారులు పొనగంటి రమేష్, నేరేళ్ల తిరుపతి, శ్రీపతి శంకర్, మ్యాడగాని పోశాలుతో పాటు బీసీ, ఎస్సీ, మైనారిటీ, రైతు కమిటీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సట్ల కొమురయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీపతి శంకర్, మొగిళి, విష్ణు, శ్రీనివాస్, రవి, రెడ్డిరాజుల రాజు, నల్లభీంరాజు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న గ్రామస్తులు

చిట్యాల: మండలంలోని గోపాలపూర్ గ్రామం నుంచి చల్లగరిగ వరకు 2.40లక్షల బీటీ రోడ్డు మంజూరు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే గండ్ర దంపతుల చిత్రపటాలకు శుక్రవారం రైతులు, గ్రామస్తులు క్షీరాభిషేకం చేశారు. గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సురేష్, కుమార్ గణపతి, తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్వాధీనం



నిందితుడిని చూపుతున్న పోలీసులు

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండలంలోని రేపాకలో శుక్రవారం గుడుంబాను స్వాధీనం చేసుకుని వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఎస్సై మాన్‌సింగ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. రేగొండ మండలంలోని రేపాక గ్రామానికి చెందిన బోగి సురేష్ అనే వ్యక్తి గ్రామంలో గుడుంబాను విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు దాడులు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు అతడి వద్ద 8లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని సురేష్‌పై కేసు నమోదు చేసి తహసీల్దార్ సత్యనారాయణస్వామి ఎదుట హాజరు పర్చినట్లు తెలిపారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ రఘుపతి, కానిస్టేబుల్ విష్ణువర్ధన్ ఉన్నారు.

'జీ 20'పై విద్యార్థుల సెమినార్

కాళేశ్వరం: మహదేవపూర్ మండల కేంద్రంలోని బాలుర ప్రభుత్వ పాఠశాలలో జీ20పై నిర్వహించిన సెమినార్‌లో విద్యార్థులు శుక్రవారం పాల్గొని ఆకట్టుకున్నారు. భారత్ జీ20 దేశాలకు ఆతిథ్యం ఇస్తున్న నేపథ్యంలో విద్యార్థులు ఆయా దేశాలపై ప్రత్యేకంగా సెమినార్ నిర్వహించారు. 18వ జీ 20 సమ్మిట్ కోసం భారత్ నాయకత్వం వహిస్తుంది. దీని ఉద్దేశ్యం ప్రపంచం మొత్తం ఒకే కుటుంబం లాగా కలిసి ఉండాలని నినాదం. ఈ జీ 20లోకి ఆఫ్రికన్ యూనియన్‌ని ఆహ్వానించడం పీఎం నరేంద్రమోదీ దౌత్య పరమైన విజయానికి నిదర్శనం అని విద్యార్థులు సెమినార్‌లో పేర్కొన్నారు. ఈ జీ 20పైన జెడ్పీహెచ్‌ఎస్ మహదేవపూర్(బాలుర) విద్యార్థులతో సెమినార్‌ను ఉపాధ్యాయుడు మడకమధు పర్యవేక్షణలో ఎండీ ఇక్రా ప్రోగ్రామ్‌ను నిర్వహించి విద్యార్థులకు, సమాజానికి జీ20 ప్రత్యేకలు తెలుపుతున్నారు. దీనిలో ఒక్కొక్క విద్యార్థి ఒక్కో దేశం గురించి , ప్రత్యేకతల గురించి వివరించారు.



సెమినార్‌లో మాట్లాడుతున్న విద్యార్థి ఎండి ఇక్రా

భవన నిర్మాణానికి భూమిపూజ



భూమి పూజ నిర్వహిస్తున్న బీఎంఎస్ నాయకులు

భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి ఏరియాలో భారతీయ మజ్దూర్ సంఘ్(బీఎంఎస్) యూనియన్ బ్రాంచ్ కార్యాలయ భవన నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు. బ్రాంచీ ఉపాధ్యక్షుడు అప్పాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డిసత్యపాల్ హాజరయ్యారు. సింగరేణి కార్మికవర్గ హక్కుల కోసం బీఎంఎస్ ఆఫీస్ వేదిక కానుందని, కార్మిక ప్రయోజనాల కోసం బీజేపీ ఎప్పుడు తోడుగా ఉంటుందని, సింగరేణి కార్మికులు బీఎంఎస్ కార్యాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కీర్తిరెడ్డి కోరారు. రేణుకుంట్ల మల్లేష్‌వరలక్ష్మి, ఈర్ల సదానందంమల్లిక, వెంకటస్వామిసునీత, జనార్దన్‌పద్మ, బీజేపీ నాయకులు వెన్నంపల్లి పాపయ్య, గణపతి, మధుసూదన్, రాజేందర్ పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే మండలాభివృద్ధి

కాటారం: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకెళ్లి సమష్టి కృషి చేస్తేనే మండలం మరింత అభివృద్ధి దిశగా ముందుకెళ్తుందని ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షతన శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అధికారులు శాఖల వారిగా ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. మండలంలో అమలవుతున్న పథకాలు, లోటుపాట్లపై ప్రజాప్రతినిధులు అధికారులతో చర్చించారు. గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టుషాపుల నిర్వహణ, గుడుంబా విక్రయాలు జరుగుతున్నాయని ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని పలువురు కాంగ్రెస్ ఎంపీటీసీ సభ్యులు సభలో ఆరోపించారు. ఎక్సైజ్ సీఐ సమావేశానికి ఎందుకు హాజరుకాలేదని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తూ తీర్మానం చేయాలని పట్టుబట్టారు. మిషన్ భగీరథ నీరు సక్రమంగా అందడం లేదని గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు నెలకొంటున్నాయని అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించడంతో పాటు పూర్తి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అంగన్‌వాడీలకు నాసిరకం కోడిగుడ్లు సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. చెరువు శిఖం భూములు ఆక్రమణకు గురికాకుండా హద్దులు ఏర్పాటు చేయాలని పలువురు ఎంపీటీసీలు తహసీల్దార్‌ను కోరారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా అందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ శంకర్ నాయక్, ఎంపీఓ ఉపేంద్రయ్య, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ పంతకాని సమ్మయ్య

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

ఏటూరునాగారం: కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. శుక్రవారం మండలంలోని రామన్నగూడెం, ఏటూరునాగారంలో పలువరు యువకులు, మహిళలు పార్టీలో చేరడంతో వారికి కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గృహలక్ష్మి పథకం బీఆర్ఎస్ నాయకులకే ఇచ్చుకున్నారన్నారు. పేద ప్రజలకు న్యాయం జరగడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఇర్సవడ్ల వెంకన్న, చిటమట రఘు, దేవేందర్, అయూబ్, గౌస్, పోగులలక్ష్మినారాయణ, గీయా, లక్ష్మయ్య, ముత్తయ్య, రాధిక పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా కాంగ్రెస్

ఎస్ఎస్‌తాడ్వాయి: బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆపార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే సీతక్క అన్నారు. శుక్రవారం మండలంలోని భూపతిపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ బడే రాంబాబు సోదరి పాపక్క, మడకం భద్రయ్య, కాటాపూర్ గ్రామానికి చెందిన ఇందరాపు లక్ష్మయ్యలు మృతి చెందగా వారి కుటుంబాలను నాయకులు, కార్యకర్తలతో కలిసి సీతక్క పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పాల కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎండీ ముజఫర్‌హుస్సేన్, సర్పంచ్ ఇర్స సునీల్‌దొర, జిల్లా నాయకులు అరెం లచ్చుపటేల్, యూత్ మండల అధ్యక్షుడు కోడి సతీష్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ యానాల సిద్దరెడ్డి ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మహదేవపూర్: మండలంలోని మహదేవపూర్, కాళేశ్వరం సబ్‌స్టేషన్ పరిధిలో నేడు(శనివారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ 33కేవీ లైన్ మరమ్మతులు చేస్తున్నందున అంతరాయం ఉంటుందని ప్రజలు సహకరించాలని కోరారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

టేకుమట్ల: మండలంలోని పెద్దంపల్లి, రామకిష్టాపూర్(టి) గ్రామాలకు చెందిన బొల్లిరొండ రాజయ్య, బోయిని దుర్గయ్య, బందెల రాజబాబు ఇటీవల పలు కారణాలతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి శుక్రవారం పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

పరామర్శ

మల్హర్: మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో అనిల్ ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి శుక్రవారం పరామర్శించారు. నాయకులు తెలంగాణ వెంకటేశ్వర్‌రావు, ఓదేలు, చిన్న ఓదేలు, రాజీరు, విక్రమ్, రవి, బాపు, రాజేష్, రాము, మల్లేషయాదవ్, రాజయ్య, ఆశయ్య తదితరులు పాల్గొన్నారు.



టేకుమట్ల: పరామర్శిస్తున్న ఎంపీపీ మల్లారెడ్డి

మల్లంపల్లి మండల సాధనకు మద్దతు

ములుగు రూరల్: మల్లంపల్లి మండల సాధనకు శివారు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ముకుమ్మడిగా శుక్రవారం మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా శివారు గ్రామాల సర్పంచ్‌లు మాట్లాడుతూ.. అర్హతలు కలిగి ఉన్న మల్లంపల్లిని మండలంగా సాధించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. జాయింట్ యాక్షన్ కమిటీ సంపూర్ణ మద్దతు ఇస్తామని అన్నారు. 2018 ఎన్నికల సమయంలో జిల్లా కేంద్రంలో జరిగిన సభలో సీఎం కేసీఆర్ మల్లంపల్లిని మండలంగా ప్రకటిస్తామని హామీ ఇచ్చి మోసం చేయడం సరికాదని అన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపట్టి మండలం సాధించుకుందామని ముక్తకంఠంతో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ లేకుండానే వైద్యశిబిరం!

మహదేవపూర్: మండలంలోని కుదురుపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాళేశ్వరం ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి డాక్టర్ సుస్మిత హాజరుకాలేదు. హెల్త్ అసిస్టెంట్ రాజరమణయ్య ఏఎన్‌ఎంలు శైలజ, రుద్ర, మల్లిశ్వరీ ఆధ్వర్యంలో 54 మందికి పరీక్షలు నిర్వహించారు. అవసరం ఉన్న వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోటలక్ష్మి ప్రజలు పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో పాల్గొన్న సిబ్బంది, గ్రామస్తులు